క్లుప్తంగా

నీట్ కౌన్సెలింగ్‌పై సెమినార్



మాట్లాడుతున్న అబ్దుల్ రబ్ ఆరీఫ్

రామగిరి(నల్లగొండ): నీట్– 2024 మెడికల్ కౌన్సెలింగ్‌పై ఆదివారం నల్లగొండ పట్టణంలో సెమినార్ నిర్వహించారు. నిపుణుడు అబ్దుల్ రబ్ ఆరీఫ్ నీట్‌పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఏ ఖాన్, టీఎస్ మీసా ప్రెసిడెంట్ ఎమ్.ఏ. అజీజ్, జనరల్ సెక్రటరీ ఎమ్ఏ.అలీమ్, షరీఫ్, డాక్టర్ జాకిర్ హుస్సేన్, ఆదిరెడ్డి, షరీఫ్, ఎమ్ఏ.జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.1.20లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న వెంకట్‌రామి రెడ్డి

చండూరు : చండూరు పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయానికి టీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బల వెంకట్‌రావిౠరెడ్డి ఆదివారం రూ 1.20లక్షల విరాళం అందజేశారు. ఆలయంలోని ఆరు విగ్రహాల ముఖద్వారాలకు రక్షణగా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటుకు వీటిని వినియోగించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షుడు రావిరాల నగేష్, గంజి శ్రీనివాసులు, కర్నాటి మార్కండేయ, ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ వాసికి గోల్డ్ మెడల్



ప్రశంసాపత్రం అందుకుంటున్న జెల్ల నితిన్

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన జెల్ల జగన్నాథం కుమారుడు నితిన్ కుమార్ హైదరాబాద్‌లోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్(ఈఈఈ) ఫైనల్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. దీంతో కళాశాల యాజమాన్యం ఆదివారం నితిన్ కుమార్‌ను బంగారు పతకం, ప్రశంసా పత్రం, నగదు పురస్కారంతో సత్కరించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు: మండల కేంద్రానికి చెందిన యాట సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రూ.10వేలు పంపగా ఆదివారం నగదును ఆ పార్టీ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ఐతగోని విజయ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈద నిర్మలశరత్‌బాబు, దోటి కర్ణాకర్, సురేష్ ఉన్నారు.

బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీలు ఏర్పాటు

మర్రిగూడ: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని లెంకలపల్లి, కొట్టాల, మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తి గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలన కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాక నగేష్‌యాదవ్, జంగిలి లక్ష్మీ ప్రసన్నరవి, జంట కవితయాదయ్య, ఏర్పుల శ్రీశైలం, నందికొండ లింగారెడ్డి, చాపల రవి, దాసరి వెంకన్న, ఐతగోని వెంకటయ్య, శంకర్, హరీష్, శ్రీను, గిరి, పరమేష్ పాల్గొన్నారు.

హిందూ సమాజ ఐక్యతకు పాటుపడాలి

నల్లగొండ టూటౌన్: హిందూ సమాజ ఐక్యతకు పాటుపడాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు నిమ్మల నిర్మల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ రత్న ఫంక్షన్ హాల్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో పాల్గొని మాట్లాడారు. హిందూ సమాజాన్ని విచ్ఛినం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాటిని అడ్డుకునేందుకు హిందువులంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రచారక్ లింగం శ్రీధర్, వేముల తిరుపతి, వెంకటయ్య, కృష్ణయ్య, దోసపాటి శ్రీనివాస్, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సన్నద్ధం

- కేతేపల్లి మండలంలో 80వేల మొక్కలు నాటాలని లక్ష్యం
- మొక్కలు నాటేందుకు ఇప్పటికే స్థలాల గుర్తింపు
- ఉపాధి కూలీలతో గుంతలు తీయించేందుకు సన్నాహాలు



కేతేపల్లి మండలం కొండకింది గూడెం నర్సరీలో పెంచుతున్న మొక్కలు

కేతేపల్లి: వన మహోత్సవానికి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. గత ప్రభుత్వం తెలంగాణకు హరితహారం పేరుతో తొమ్మిది విడతలుగా కార్యక్రమాన్ని చేపట్టగా.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ వనమహోత్సవం పేరుతో మొక్కలు నాటనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇందుకోసం అవసరమైన మొక్కలను ఇప్పటికే గ్రామాల్లోని నర్సరీల్లో సిద్ధం చేయిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో హరితహారం ప్రారంభం నాటికి ఆయా గ్రామాల్లో మొక్కలు అందుబాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రతి నర్సరీలో 5,500 మొక్కల పెంపకం

మండలంలోని 16 గ్రామాల్లో అధికారులు వన నర్సరీలు ఏర్పాటు చేయించారు. వనమహోత్సవంలో భాగంగా మండలంలో మొత్తం 80వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు ఒక్కో నర్సరీలో 5,500 మొక్కల చొప్పున మొత్తం 88వేల మొక్కలు పెంచుతున్నారు. నాటిన అనంతరం కొన్ని మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్తవి నాటేందుకు అదనంగా పెంచుతున్నారు. ఈనర్సరీలలో గ్రామ అవసరాలకు అనుగుణంగా కానుగ, ఉసిరి, వేప, ఫిల్టోఫ్రాం, రావి, నల్లమద్ది, చింత, కరివేపాకు, జామ, సీతాఫలం నేరేడు దానిమ్మ, గన్నేరు, గులాబీ విత్తనాలు నాటేందుకు అధికారులు ప్రాధాన్యత ఇచ్చారు.

తొలకరి వర్షాలు కురుస్తుండటంతో..

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అవసరమైన స్థలాలను గుర్తించి ఉపాధి కూలీలతో గుంతలు తీయించేందుకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో వన సేవకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతిరోజు నర్సరీల్లోనే ఉంటూ చకచకా పనులు చేయిస్తున్నారు.

సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి



హరితహారంలో మొక్కలు నాటడంతో పాటు సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటితే అవి ఏపుగా ఎదిగి వైర్లకు తాకటంతో వాటిని నరికేస్తున్నారు. అధికారులు ముందస్తుగా మొక్కలు నాటే స్థలాలను పరిశీలించి ఎంపిక చేయాలి. అప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుంది.
– కట్ట శ్రవణ్, మాజీ సర్పంచ్, గుడివాడ

గ్రామస్తులు సహకరించాలి



వర్షాలు కురుస్తుండటంతో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాము. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నాము. ప్రతి నర్సరీలో 5500 మొక్కలు పెంచాము. ప్రస్తుతం మొక్కలు నాటే దశకు ఎదిగాయి. నాటిన ప్రతి మొక్క బతికేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ప్రతి గ్రామంలో గ్రామస్తులు, యువత అధికారులకు సహకరించాలి.
– సురేందర్, ఏపీఓ, కేతేపల్లి

పాలనను పట్టించుకోని ముఖ్యమంత్రి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

చిట్యాల: రాష్ట్రంలో పరిపాలనను పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గ సభ్యులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలలుగా ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమైనా నేటికీ పెట్టుబడి సాయం అందలేదని, పంటలకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో పలువురు ఎస్ఐలు గ్రామాల్లో తగదాలు సృష్టించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల అయిలయ్య, కొలను వెంకటేష్, బత్తుల నర్సింహగౌడ్, కోయగూర నర్సింహ, నాతి శ్రీను పాల్గొన్నారు.

సమాజ సేవను కొనసాగించాలి



మాజీ ఎంపీటీసీని సన్మానిస్తున్న నాయకులు



మాజీ జెడ్పీటీసీని సన్మానిస్తున్న నాయకులు

చిట్యాల: పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు సమాజ సేవను కొనసాగించాలని పలువురు నాయకులు అన్నారు. చిట్యాల మండలం తాళ్లవెల్లెంల గ్రామ ఎంపీటీసీగా ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తున్న వడ్డెపల్లి లక్ష్మయ్యను ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, నాయకులు పజ్జూరి అజయ్‌కుమార్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, చికిలంమెట్ల సైదులు, జనగాం అంజయ్య, పామనగుళ్ల అంజయ్య, పామనగుళ్ల బుచ్చిరాములు, జోగు లింగస్వామి, నక్క శ్రీశైలం, జోగు సురేష్, జోగు అశోక్, ఏరుకొండ నర్సింహ పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి సన్మానం

మర్రిగూడ : ఇటీవల పదవీకాలం ముగిసిన మర్రిగూడ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డిని ఖుదాబక్షపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్‌నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. వారి వెంట గిరీష్, పందుల పాండు గౌడ్, జావీద్, లక్ష్మణ్, శ్రీను ఉన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



నల్లగొండ : ఎన్జీ కాలేజీ మైదానంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న క్రీడాకారులు, ఉపాధ్యాయులు

నల్లగొండ రూరల్ : పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి, ప్రవీణ్‌లను రింగ్ బాల్ క్రీడాకారులు, సహ ఉపాధ్యాయులు ఆదివారం ఎన్జీకాలేజీ మైదానంలో సన్మానించారు. నల్లగొండ పట్టణంలోని జేబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్.నాగిరెడ్డి జీహెచ్ఎంగా పదోన్నతి పొంది అనుముల మండలం జెడ్పీహెచ్ఎస్ యాచారం బదిలీ అయ్యారు. అలాగే జెడ్పీ హెచ్ఎస్ చినమాదారంలో తెలుగు లాంగ్వేజ్ పండిట్‌గా పనిచేస్తున్న ప్రవీణ్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండింట్‌గా పదోన్నతి పొంది జెడ్పీహెచ్ఎస్ తేనెపల్లికి బదిలీ అయ్యారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ముత్యాలు, కరుణాకర్, రాములు, సత్యనారాయణ, వెంకన్న , కొండల్, కృష్ణారెడ్డి, రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ : ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు పట్టణం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం జెండాను ఆవిష్కరించారు. మాదిగ, మాదిగ ఉప కులాల పిల్లల భవిష్యత్ కోసం మందకృష్ణ పోరాటం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, జిల్లా అధ్యక్షుడు మామిడి సైదన్న, వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పెరిక శ్రీనివాస్, మాసారం వెంకన్న, ఏడుకొండలు, కూరపాటి కమలమ్మ, రణబీర్ పాల్గొన్నారు.

చిట్యాలలో..



చిట్యాలలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

చిట్యాల: చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాలలో ఆ సంఘం జిల్లా నాయకుడు ఎరసాని గోపాల్, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, గుండ్రాంపల్లి గ్రామంలో జిల్లా నాయకులు బుస్సు శంకర్ మాదిగ జెండాలను ఆవిష్కరించారు. చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో నోముల పురుషోత్తం, బుస్సు శంకర్, గంగాపురం లింగస్వామి, కర్రె లింగస్వామి, పాల శ్రీను, పోలిమెర దశరథ, నందిపాటి సురేష్, గుండ్రాంపల్లిలో బుస్సు మధుసూధన్, అంబాల ప్రవీణ్, బుస్సు వరప్రసాద్, నర్సింహ, సాయిలు, శంకర్, శ్రీకాంత్, లింగస్వామి పాల్గొన్నారు.



మర్రిగూడలో..

మర్రిగూడ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఆ సంఘం నాయకులు మండల కేంద్రంతోపాటు ఖుదాబక్షపల్లి, తమ్మడపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జిల్లా తిరుమలేష్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నగేష్, మైలారపు రాజు, ముదిగొండ రమేష్, యాచారం శివకుమార్, జిల్లా రమేష్, యంజాల యాదగిరి, పారమల్ల శేఖర్, గ్యార నరసింహ, దామెర సంజీవ, లవంగి శివ, గ్యార యాదగిరి, జీడీ శివాజీ, జిల్లా మహేష్, మైలారపు గిరి, శివ, చంటి పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దింపితేనే దేశం అభివృద్ధి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మునుగోడు: ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి దేశ సంపదను లూటీ చేసేందుకు కుట్రలు పనుతున్న బీజేపీ ప్రభుత్వాని గద్దె దింపితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సీపీఎం రాష్ట్ర నాయకుడు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ రాముడి పేరుతో రాజకీయాలు చేస్తూ దేశాన్ని లూటీ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, పాలడుగు నాగర్జున, ఐతగోని విజయ్, చంద్రమౌళి, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



శేఖర్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న లిటిల్‌సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు

శాలిగౌరారం: అనారోగ్యంతో బాధపడుతున్న శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన దానబోయిన శేఖర్ కుటుంబానికి నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం రూ. 20,200లు నగదు అందజేశారు. ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ఫౌండేషన్‌ను స్థాపించినట్లు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్, పొట్టబత్తుల మధు, శ్రీను, ఉపేందర్, అనిల్, రాజు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని మైనార్టీ పేద విద్యార్థులకు హైదరాబాద్‌లోని రాజమాత ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదివారం నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎస్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, వాజిద్‌అలీ, సర్వర్‌అలీ, షబ్బీర్, ఖైసర్, ఆసిఫ్‌అలీ, అమీన్, లక్ష్మణ్, రాకేష్, జాని, సిద్దిక్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- ఇళ్ల మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- ఇబ్బందులు పడుతున్న రాజీవ్‌నగర్ కాలనీ వాసులు



రాజీవ్‌నగర్‌కాలనీలో నివాసాల మధ్య 11కేవీ విద్యుత్ తీగలు

మునుగోడు : మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌కాలనీలోని విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కాలనీలోని నివాసగృహాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేశారు. దీంతోఈ ట్రాన్స్‌ఫార్మర్ వరకు అవసరమైన 11కేవీ వైర్లు ప్రజలకు అందే ఎత్తులో వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆ కాలనీప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా ఆ కాలనీలోని విద్యుత్ తీగలు ఇళ్లపై నుంచి ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు గ్రామ కూడలిలో ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మంటలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. విద్యుత్ అధికారులు ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు మార్చడంతో పాటు అస్తవ్యస్త విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న తలారి రాంబాబు

నల్లగొండ టౌన్ : తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టడమే ధర్మసమాజ్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు తలారి రాంబాబు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలో ఉంచనున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును పూర్తి చేసి మండల, గ్రామ కమిటీలను వేయనున్నామని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకన్న, శంకర్, జగన్, గిరి, మహేశ్వరచారి, రవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : వీఆర్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వీఆర్ఓల సంఘం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ కోరారు. ఈ మేరకు ఆదివారం మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు నజీర్ తెలిపారు.

కాలుష్య కారక కంపెనీలపై చర్య తీసుకోవాలి



సంతకాల సేకరణలో పాల్గొన్న మహిళలు

చిట్యాల: చిట్యాల పట్టణ శివారులోని కాలుష్య కారక కంపెనీలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని పదో వార్డులో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ శివారులోని ఓ స్పాంజ్ ఐరన్‌తో పాటు ఇతర పరిశ్రమల నుంచి వెదజల్లుతున్న కాలుష్యకారక బూడిద ఇండ్లలోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా అనార్యోగానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నల్లగొండ టౌన్ : సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధి కతాల్‌గూడెంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలకూరి సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో గౌడ జాతి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో రెండు నెలల్లో విగ్రహ ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పజ్జూర్ ప్రదీప్, దండంపల్లి సత్తయ్య, దండంపల్లి అనిల్, పరమేష్, సైదులు, జానయ్య, ప్రవీణ్, మధు, నర్సింహ, గోపి, శ్రీను, యాదయ్య, బాలు, దేవేందర్ పాల్గొన్నారు.



కతాల్‌గూడెంలో భూమి పూజ చేస్తున్న పాలకూరి సంతోష్‌గౌడ్, తదితరులు

నీలగిరిలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



నల్లగొండ : రథం లాగుతున్న భక్తులు



యాత్రలో పాల్గొన్న భక్తులు



చిట్యాల : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలో జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. రవీంద్రనగర్‌లోని మాధవ నిలయంలో ఉదయం మంగళ హారతి, పూజలు, కీర్తనలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పరమ హంస ప్రభువు రథయాత్రను ప్రారంభించారు. మేళతాళాలతో భక్తుల హర్షధ్వానాల మధ్య రథయాత్ర రవీంద్రనగర్ నుంచి శివాజీనగర్ రామాలయం మీదుగా ఎన్జీ కళాశాల నుంచి తిరిగి మాధవ నిలయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో గట్టు అశోక్, క్రిష్ణచంద్రదాస్, రాధామాదవ్, అంజలిదాస్, బాలాజీ నవీన్, అనిల్ రాథోడ్, మల్లికార్జున్ యాదవ్, విజయ్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలోని శ్రీ కృష్ణా ఆలయంలో జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామనగుళ్ల వెంకన్న ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథుడికి ప్రత్యేక పూజలతో పాటు హోమం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.